# 8

# ఒక సజీవమైన విశ్వాసము (2:14-26)

ఉష్ణ పరిమాణ - ప్రజ్ఞగలవారిని (కెలోరీ-కాన్షియస్) గూర్చి మీకు తెలుసా? అమెరికా వాస్తవంగా కెలోరీ-కాన్షియస్! సరుకులు అమ్ము దుకాణములో "తక్కువ కెలోరీ" గల పదార్థాలకు, పానీయాలకు పెద్ద విభాగములే కలవు. సాధారణ మృదుపానియాల వ్యాపారము కంటెను డైట్ (ఆహార నియమాల క్రమములో ఉంచు) పానీయాల వ్యాపారము అధిగమించిందని మృదు పానియ ఉత్పత్తిదారులు చెప్పుచున్నారు. కానీ కెలోరీ అంటే ఏమిటి? సాంకేతికంగా మాట్లాడితే ఆహారములోని ఒక యూనిట్ భాగాన్ని కెలోరీ అంటారు. ప్రయోగాత్మకంగా మాట్లా డితే ఆహారము మరియు పానియముకు పౌండ్స్ మరియు అంగుళమును చేర్చే ఒక దోష మూలము. కానీ మీరెప్పుడైనా కెలోరీలను చూసారా? చూచియుండకపోవచ్చు ఎందుకనగా అవి మన మామూలు దృష్టికి కనిపించవు, కానీ *ప్రతి ఒక్కరము కెలోరీ యొక్క ప్రతిఫలమును చూస్తుంటాం!*

ఈ విధంగా, విశ్వాసమనునది కెలోరీలతో పోల్చబడును. విశ్వాసమనేది క్రైస్తవులకు మరియు క్రైస్తవ జీవితాలకు "ప్రాముఖ్యమైన" సందేశమైయున్నది (ఎఫెసీయులకు 2:8, 9; 2 కొరింథీయులకు 5:17; హెబ్రీయులకు 11:6; రోమీయులకు 14:23). యాకోబు చెప్పిన ప్రకారము, మనము విశ్వాసమును చూడలేము, కానీ విశ్వాసము యొక్క ఫలితమును మాత్రము చాలా సులువుగా గమనించగలము. వివరించినట్టుగా చాలా మంది విశ్వాసము కలిగియున్నామని బాహాటంగా చెప్పుకొన్నట్టు యాకోబు విన్నాడు, అయినప్పటికి వారి విశ్వాసము యొక్క ఫలితము చూచుట చాలా కష్టమైయున్నది. విశ్వాసమునకు మరియు క్రియలకు మధ్య సంబంధమును యాకోబు చూడకోరుచున్నాడు. విశ్వాసమనునది ప్రదర్శింబడవలెను.

మనం యాకోబు నందలి అర్థము కొరకు దానిని మనము విడివిడిగా చూచుటకు ముందు ఒక మొత్తముగా మన పాఠ్యభాగమైన యాకోబు 2:14-26ను గూర్చి ఒక అభిప్రాయమును కలిగియుండవలెను. యాకోబు మరియు పౌలు యిద్దరు తమలో తమకుగల భిన్నాభిప్రాయములను గూర్చి తరచూ ఋజువు చేయుటకు ఉపయోగించే వాక్యభాగమిది. "క్రియలు" రక్షణలో భాగముగా పౌలు నమ్ముటలేదని చూపుటకు రోమీయులకు 3:28 మరియు గలతీయులకు 2:16లోని వాక్య భాగములను ఉపయోగించేవారు; అయితే, యాకోబు 2:14-26లో క్రియలు ఎంత అవసరమో యాకోబు మాటలాడుచున్నాడు. సందిగ్ధముగా కనబడుచున్న వారి వివాదముపై వాఖ్యానము చేయుచూ, అలెగ్జాండర్ రాస్ ఇలా చెప్పాడు, "వారిద్దరు విరోధులై ఒకరికొకరు ఖడ్గములతో ఎదుర్కొనుటలేదు; గాని వారు ఒకరివెనుక ఒకరు నిలబడి సువార్త యొక్క వివిధ కోణములను ఎదుర్కొనుచున్నారు." దేవుని ముందు తీర్పుతీర్చబడుటకు క్రియలు అవసరమైనవని గట్టిగా చెప్పే యూదులైన న్యాయవాదులను పౌలు ఎదుర్కొనుచున్నాడు. అదే సమయంలో, యాకోబు, క్రీస్తుతో సంబంధము కలవారమని ప్రకటించుకొని ఆ సంబంధం యొక్క ప్రభావాన్ని తమ దైనందిక జీవితాలలో తక్కువ చేసిన

వారిని ఎదుర్కొనుచున్నాడు. యాకోబు మరియు పౌలునకు మధ్యగల వ్యత్యాసము కేవలము ప్రారంభ విషయాలలో మాత్రమే. ఏ మానవుడు సంపాదించుకోలేని, గెలువలేని, లేదా కలిగియుండలేని దేవుని క్షమాపణ ప్రాథమిక సత్యముతో పౌలు ప్రారంభించుచున్నాడు. యాకోబు తాము క్రైస్తవులమని ప్రకటించుకుంటున్న వారితో ప్రారంభిస్తూ, ఒక మనుష్యుడు తన క్రైస్తత్వమును తన క్రియలతో ఋజువు పరచుకొనకపోతే అతడు ఎప్పటికి క్రైస్తవుడు కాలేడని గట్టిగా కోరుకొనెను. యాకోబు మరియు పౌలు ఒకరికొకరు విరుద్ధంగా లేరుకానీ; వారు ఒకరినొకరు అభినందించుకుంటున్నారు. వారి ఇద్దరి యొక్క సందేశము క్రైస్తవ విశ్వాసము మరియు దానియొక్క పరిపూర్ణ చిత్రానికి ముఖ్యమైనది.

## విశ్వాసము విశ్వాసము కానిదెప్పుడు (2:14-17)

లేఖనమందలి ఈ వాక్యభాగము ఆకస్మాత్తుగా ఒక ప్రశ్నతో ప్రారంభమగుచున్నది. తాము క్రైస్తవులమని ఆరోపించుకొనుచున్న క్రైస్తవులయొక్క పని ఏమిటో ఆలోచించమని యాకోబు కోరుకొనుచున్నాడు. “నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?” (2:14) అని యాకోబు చెప్పుచున్నాడు. క్రియలులేకుండ కేవలము విశ్వాసులమని చెప్పుకుంటున్న వారి విశ్వాసము యొక్క వ్యక్తిగత విలువను ఆలోచనచేయమని యాకోబు విశ్వాసులను సవాలు చేయుచున్నాడు. స్పష్టంగా, యాకోబు “చెప్పిన” అను పదముపై తన దృష్టిని ఉంచుచున్నాడు. ఒక సమర్పణ కలిగి క్రైస్తవునికంటే ప్రపంచము ఏ గొప్ప ఒప్పుకోలుకు సాక్ష్యమివ్వదు. అయినప్పటికి వారు విశ్వాసమునుండి “క్రియలు” లేకుండినయెడల అది ఎంత అర్థవంతమైనది? వారి విశ్వాసము మాటల కంటే ఎక్కువైనది కాకుంటే, అది రక్షించు శక్తిలేనిదై యుండునని యాకోబు చెప్పుచున్నాడు.

అతని విషయమును స్పష్టపరచుటకు యాకోబు ఒక ఉదాహరణను యిచ్చుచున్నాడు:

> సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనము లేక యున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక – సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? (2:15, 16).

ఒక వ్యక్తి క్షేమసమాచారమును గూర్చి అడిగాడు కానీ, ఆహారమును గూర్చి కానీ, లేదా వస్త్రములను గూర్చికానీ ఏమి చేయలేదు; అతడు వాస్తవంగా ఏమియు చేసియుండలేదు. మనమెప్పుడైనా ఇటువంటి విషయములో తప్పుచేసామా? రోగులకొరకు, ఆకలిగొనిన వారికొరకు, మరియు నిరాశ్రయులకొరకు, ప్రార్థన చేయునప్పుడు, వారిని ఆదుకొనుటకు మనమేమైనా చేసామా? మనము విశ్వాసమును గూర్చి మాట్లాడుచూ, దానిని సాధనలో పెట్టకుండిన విషయములో మనము అపరాధులమగుటలేదా? ఏసి తరగతిగదులలో కూర్చుని మన విశ్వాసమును వ్యక్తపరచుట చేసినట్టయితే, మనము మన విశ్వాసమును గూర్చి మాటలాడు దానిని సాధనలో పెట్టకుండనందుకు మనము అపరాధులము కామా?

అందుకే యాకోబు ఈ విధంగా చెప్పుచున్నాడు, “ఆలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును” (2:17). ఒక వ్యక్తి యొక్క విశ్వాసము నిజమైనది మరియు జీవించుచున్నదని విలువకట్టుటలో క్రియ జరుగుట ఒక్కటే మార్గము. ఈ

విషయాన్ని నొక్కి చెప్పుచూ యాకోబు ఈ పుస్తకమంతటిలో ప్రబలమైన ఒక సందేశమును నొక్కి చెప్పుచున్నాడు – *క్రైస్తవ్యమనునది వాస్తవముగానుండుటకు దానిని అభ్యాసము చేయవలెను.*

**ఆక్షేపణకు బదులివ్వబడినది (2:18–20)**

ఈ సందర్భములో, యాకోబు తన సమాధానాలకు అభ్యంతరము తెలుపు ఒక ఊహాత్మకమైన విమర్శకుని దృష్టిని పరిచయము చేయుచున్నాడు. అభ్యంతరము తెలుపు వాని యొక్క వాదన ఈ విధముగా ఉన్నది: “మనమందరము భిన్నమైనవారము – ఆ విషయాన్ని మీరు అభినందిస్తారు. కొందరు మరికొందరికంటే నిరూపకులుగా ఉంటారు. మనలో కొందరు చాలా బిడియమును కలిగి ధారాళముగా మాటలాడని వారుగా ఉంటారు. నీవు క్రియలలోనే ఎక్కువగా విశ్వాసమును చూపువాడువేమో, ఎందుకంటే నీవు అందరిలో కలిసిమెలసి తిరిగే వ్యక్తివైనందున. మరొకవైపు, మనలో కొందరు తమ విశ్వాసాన్ని తమ కొరకే ఎక్కువగా ఉంచుకొందురు. కానీ అలా ఉన్నప్పటికి అది విశ్వాసమే” అని వాదింతురు. ఈ వాదనంతయు కూడ తప్పుడు భావముపై ఆధారపడి యుందని చెప్పుట ద్వారా యాకోబు ఆ వాదనకు సమాధానము చెప్పాడు. క్రైస్తవులుగా క్రైస్తవ జీవితము జీవించుచున్నప్పుడు విశ్వాసము మరియు క్రియలు విడదీయలేనివి. దేవుడు ఆ రెండింటిని జతపరచియున్నాడు, కాబట్టి కొందరు విశ్వాసమందు మేలైన వారిగా, మరికొందరు క్రియలందు మేలైనవారిగా యుండుటకు సంబంధించిన విషయమును గూర్చి కాదుకానీ, విశ్వాసము మరియు క్రియలు చేతిలో చేయి వేసుకొని పోవునని 18 వచనములో యాకోబు “కంచు గురుతులకు” దిగుచున్నాడు, మరియు విమర్శకుని విశ్వాసమును ప్రదర్శించమని అడుగుచున్నాడు. విశ్వాసమనునది అది చేయు క్రియలవలెనే చూపించబడుతుంది కాబట్టి యాకోబు అలా చెప్పుచున్నాడు!

చివరిగా, యాకోబు తాను చెప్పుచున్న విషయానికి ఉదాహరణగా దయ్యములను ఉపయోగిస్తూ సమాధానాలచే తృప్తిచెందని తన విమర్శకుని ఆశ్చర్యపరచుచున్నాడు (2:19). విమర్శకులు ఏమని నమ్ముచున్నారు? ఒక దేవుని మరియు క్రీస్తు యొక్క దైవత్వమును నమ్ముచున్నారు? *అయితే ఏంటి?* దయ్యములు కూడ అలాగే నమ్ముచున్నాయి. దేవుడాశించు విశ్వాసము వణకుట మరియు భయపడుటకంటె ఎక్కువైయున్నది. ఒక వ్యక్తి తన హృదయములో వెలిగించబడి మరియు తన హృదయంలో చైతన్యపరచబడినను నిత్య నాశనమై ఉండొచ్చు. దేవుడు కోరే విశ్వాసమునందు యింకా కొంత అధికముంది, చూడగలిగిన, గుర్తించగలిగినదేదో ఉంది – విధేయతగల, మార్పుచెందిన జీవితం.

**హెబ్రీయుల చరిత్రనుండి ఋజువులు (2:21–26)**

ఇప్పుడు యాకోబు తన పాఠకులను బలమైన పెద్ద ఋజువులవైపు మళ్ళించుచున్నాడు, మరియు పాత నిబంధన గ్రంథములో దేవుడు తన ప్రజలవద్దనుండి ఆశించిన వాటివైపు మళ్ళించుచున్నాడు. తాను ఊహించుచున్న ప్రత్యర్థిలో తాను ఇంకను వాదించుచున్నట్టుగా యాకోబు 2:20నందున్న విషయమును పరిచయము చేయుచున్నాడు. ఋజువు చేయబడిన సాక్షాలలో వ్యక్తులు తమ సహజ మానవునికి కలిగిన సున్నితమైన భావాన్ని బట్టి కాదు కాని, దేవునియందు తమకు కలిగినట్టి విశ్వాసమును బట్టి క్రియలవైపుకు మళ్ళిరి.

21 వచనమునుండి 24 వచనమువరకు యాకోబు అబ్రాహాము జీవితములోనుండి ఋజువులను అందించుచున్నాడు. అబ్రాహాము "యూదా జాతీయ రాజ్యానికి తండ్రి," మరియు "విశ్వాసులకు తండ్రిగా" ఎరుగుదుము. దేవునియందు అభివృద్ధి చెందుతున్న ఈ నమ్మకముతోను మరియు విధేయతతో మరియు విశ్వాసముతో అబ్రాహాము పోరాడుచున్నాడు. తన జీవిత ప్రారంభములో తాను పోరాడినటువంటి ఋజువులను ఆలోచించుము: ఆయన పిలుపునకు సగం మాత్రమే విధేయత చూపుట, పాలస్తీనాలో కరువు ఉండుటనుబట్టి ఐగుప్తుకు పారిపోవుట, ఐగుప్తులో ఉండగా శారాతో గల సంబంధం విషయములో అబద్ధమాడుట, కుమారుని కందువని దేవుడు చెప్పినప్పుడు నవ్వుట. ఇటువంటి పోరాటాలలో అబ్రాహాము విశ్వాసమునకు మాదిరికి ఎదిగాడు. ఒకరు యాకోబు ఇక్కడ చెప్పిన మాటలను ఈ విధంగా వివరించాడు: "అబ్రాహాము విశ్వాసపు మరియు క్రియలచేత రక్షించబడుటలేదు కానీ, పనిచేయు విశ్వాసముచేతనే రక్షించబడ్డాడు." అబ్రాహాము కలిగియున్న విశ్వాసములో ఏ సందేహములేదు ఎందుకనగా అతని జీవితంలో విశ్వాసము ప్రదర్శించబడింది.

యాకోబు అందించిన రెండవ ఉదాహరణ, రాహాబు క్రియలయందు ప్రదర్శించిన విశ్వాసము. రాహాబు "మృతమైన" విశ్వాసము కలిగియుందా, ఒక సాధారణ జ్ఞానానుభవము, వేగుల వారికేమి చేయలేనిదా? మనస్సున వెలిగించబడి, భావాలతో కదిలించబడియుండి కూడ. ఆమె వేగులవారికేమి చేయలేని విశ్వాసము కలిగియుందా? కథ యొక్క సౌందర్యమేమంటే రాహాబు "సజీవమైన" విశ్వాసమును కలిగియుంది. ఆమె ఏదైతే విశ్వసించియుందో దానిని క్రియల రూపంలో చేయుట ద్వారా దానిని నిరూపించింది. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు ఆమె విశ్వాసముంచెను; ఆమె వేగుల వారిని దాచి మరియు వేరొక దారిన వారిని పట్టణము వెలుపలికి పంపివేసెను.

**ముగింపు**

యాకోబు ఈ విధంగా చెప్పుటతో ఆయన వాదమును ముగించెను, "ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసమును మృతము" (2:26). న్యాయ మూర్తి యెదుట న్యాయవాదిగా, లేదా ప్రేక్షకుల ముందు తర్కవాదివలే యాకోబు తాను ప్రదర్శించుచున్న వాదన మొత్తమును ఏకంచేసెను. శరీరము మరియు ఆత్మ విడదీయబడినప్పుడు, మరణము మరియు నాశనమనేది ప్రతిఫలముగా వచ్చును; అదేవిధంగా విశ్వాసము మరియు క్రియలు వేరైనప్పుడు విశ్వాసమనేది మరణించును మరియు నాశనమగును.

క్రైస్తవ్యమనేది వాస్తవముగా నుండుటకు, అది *ప్రయోగాత్మకముగా మరియు సాధనా పూర్వకముగా* ఉండవలెనని యాకోబు చెప్పుచున్నాడు.